# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 02 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :06


## మంత్రిపొన్నం ప్రభాకర్‌తో సిపిఐ నేతల భేటీ



వివరాలు మెయిన్‌లో...



## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే, కె.ఆర్. నాగరాజు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్‌లో గల రహమత్ నగర్, జయశంకర్ కాలనీల్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మహమ్మద్ ఆయూబ్ సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ రహమత్ నగర్, జయశంకర్ కాలనీల ప్రజలు ఎన్నేళ్లుగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ముస్లిం కబ్రస్థాన్, హిందూ స్మశాన వాటిక స్థలాల మంజూరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కరెంట్ స్తంభాల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే సంబంధిత మున్సిపల్, రెవెన్యూ, వి ద్యుత్ శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ మే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు.

వివరాలు మెయిన్‌లో...

## వనదుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం



- తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- మంజీరాలో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు

**•వనదుర్గమ్మ నామస్మరనతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం**

**ప్రజాపక్షం/పాపన్నపేట:** దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయంగా.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల్ల మధ్య బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తల నీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వన దుర్గమ్మా.. దీవించమ్మా.. అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

## బాలలు పనిలో కాదు.. బడిలో వుండాలి

చిన్నారులు పనుల్లో కాకుండా బడి వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్-XII కార్యక్రమంలో ద్వారా మొత్తం 179 మంది చిన్నారులకు చాకిరీ నుండి విముక్తి అయినట్లుగా వరంగల్ పోలీస్ కమీషనర్ తెలిపారు.ఆపరేషన్ స్మైల్ 12వ విడత లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత 31 రోజుల పాటు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో తొమ్మిది డివిజన్ల చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు, వరంగల్, హన్మకొండ,జనగామ జిల్లాలకు చెందిన బాలల పరిరక్షణ విభాగం , చైల్డ్ హెల్ప్ లైన్, కార్మిక శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థల సిబ్బందితో ఏర్పాటు చేసిన తొమ్మిది ప్రత్యేక బృందాలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పారిశ్రామిక ప్రాంతాలు, షాపులు, ఇటుక తయారీ కేంద్రాల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో తనిఖీ చేపట్టగా, ఈ తనిఖీల్లో 179 బాల కార్మికులను గుర్తించడం జరిగింది.

వివరాలు మెయిన్‌లో...

# సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఫోన్ టాపింగ్ కేసులో కెసిఆర్‌ని విచారణకు పిలిచిన సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దిష్టిబొమ్మలు దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి కెసిఆర్‌ను వి చారణకు పిలవడం దుర్మార్గమైన చర్య అ న్నారు. ఇలాగే చేస్తే కాంగ్రెస్ పార్టీ భవిష్య త్‌లో కనుమరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చిలువేరు లింగం, గ్రామశాఖ అధ్యక్షుడు అంకం రాజారాం, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బత్తిని సురేందర్, భూక్య జుంలాల్ నాయక్, భూక్య రవీందర్, శ్రీనివాస్, ధనుష్, జైపాల్‌రెడ్డి, వంగ రామరాజు, ఓంకార్ పాల్గొన్నారు.

**కన్నాయిగూడెంలో....**

మండలం కేంద్రంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ విచారణ తక్షణమే రద్దు వేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల రిబ్బన్లు ధరించి సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ఆందోళనకారులను శాంతింపచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బులు సమ్మయ్య, మండల సీనియర్ నాయకులు కావేరి చిన్ని కృష్ణ, పూజారి కిషోర్, మఠం వెంకటేష్, చిలుముల రాంబాబు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాక్షసానందం పొందుతున్న రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** విచారణకు కెసిఆర్‌ని పిలిచిసిఎం రేవంత్‌రెడ్డి రాక్షసానందం పొందుతున్నారని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం యూనివర్సిటీ నాయకులు పిన్నింటి విజయ్‌కుమార్, నాయకులు జయపాల్‌రెడ్డి, శంకర్ అన్నారు. ఆదివారం మాజీ సిఎం కెసిఆర్‌ను సిట్ విచారణ పేరుతో రాజకీయ వేధింపులకు గురి చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండలంలోని సాగరం గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వ దిష్టిబొమ్మకు నిప్పంటించి దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తున్న కెసిఆర్‌ను ఫోన్ ట్యాపింగ్ అనే పేరుతో వేధించడం సరికాదన్నారు. ఆయన కెసిఆర్‌ను విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్, నాయకులు రాజు, రాజ్ కుమార్, కృష్ణ, సీనియర్ నాయకులు రాజేశ్వర్ రావు, యువ నాయకులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిట్ నోటీసు పేరుతో వేధింపులు సరికాదు

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ ని సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా గ్రీన్‌రీసార్ట్స్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధకుడు తెలంగాణ స్థాపికుడు కెసిఆర్‌కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుట్రపూరితంగా నోటీసు పంపించి విచారణ పేరుమీద అవమానాలకు గురి చేసిందన్నారు. కుంభకోణాల్లో మునిగిపోయిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వాటి నుంచి తప్పించుకునేందుకు రోజురోజుకు కొత్త కొత్త నాటకాలకు తెరలేపుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ కుట్రపూర్వతంగా కెసిఆర్‌కు నోటీసు పంపించి తెలంగాణ ప్రజలకు రోజుకో సినిమా చూపిస్తున్నారన్నారు. ఒక్క హామీ నెరవేర్చలేని వాళ్ళు మున్సిపల్ ఎన్నికల్లో భూస్థాపితం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలని మలినం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఇవ్వాళ నల్ల బ్యాడ్జి లతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను కోర్టు స్వయంగా విచారణకు ఆదేశించినప్పటికీ, ఆ విచారణను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ నాయకులు వెనక్కి తగ్గడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. నిజాలు బయటకు వస్తాయన్న భయంతోనే విచారణకు దూరంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ స్పష్టంగా భావిస్తోందన్నారు. ప్రజలను మభ్యపెట్టే దొంగ నాటకాలకు, అబద్ధపు ప్రచారాలకు ఇక అవకాశం లేదని బిఆర్ఎస్ పార్టీ హెచ్చరిస్తోంది. నర్సంపేట నియోజకవర్గంలో ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరగకుండా చేయడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో స్థానిక నాయకులు కుట్రలకు పాల్పడుతున్నారని మా పార్టీ దృష్టికి వచ్చిందని, అర్ధరాత్రి వేళల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, కార్యకర్తలను బెదిరించడం వంటి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ తరహా భయభ్రాంతుల రాజకీయాలకు బిఆర్ఎస్ పార్టీ భయపడేది లేదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా నాయకులు,మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, నామాల సత్యనారాయణ, మోటూరి రవి, కోమాండ్ల గోపాల్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రికి సిట్ నోటీసు జారీ చేయడం అమానుషం



**ప్రజాపక్షం/రేగొండ** :తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ భారతి రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకత్వం, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసి, నిరసన తెలిపారు. అనంతరం హమీద్ మాట్లాడుతూ, కేసిఆర్ కు పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, సిట్ నోటీసులు పూర్తిగా ప్రజల దృష్టిని మళ్లించే కుట్రలో భాగమేనని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా సిట్, అలాగే ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆరు గ్యారెంటీలు, రైతు భరోసా, రైతు బోనస్ ఇవ్వటం శాతగాక, డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతుందని మండిపడ్డారు. రాష్ట్రాన్ని సాధించి,రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నాయకుడిపై, రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పై ఇలాంటి చర్యలు ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీలకు కాంగ్రెస్ నోటీస్ ల పేరుతో డ్రామాలు ఆడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు అధ్యక్షులు రఘుసాల తిరుపతి రావు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగంటి శ్రీనివాస్, గండ్ర యువసేన నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సర్పంచ్ నిమ్మల శంకర్, గండ్ర యువసేన మండల అధ్యక్షుడు సూధనబోయిన సుమన్, కొత్తపల్లె సర్పంచ్ జవ్వాజి రమేష్, సీనియర్ నాయకులు మారబోయిన ధనుంజయ్, నిజాంపల్లి ఉప సర్పంచ్ వర్ధినేని రాజేశ్వర్ రావు, సుల్తాన్ పూర్ ఉప సర్పంచ్ కమలాకర్, నిజాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చింతం కిరణ్, భట్టు శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేత



**ప్రజాపక్షం /సంగెం:** మండలలో గవిచర్ల గ్రామంలో ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, సమాజ సేవలో ముందుండే సంగెం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు పులి రాజశేఖర్ మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆదివారం మండలంలోని గవిచర్ల గ్రామానికి విచ్చేసిన ఆయన.. గ్రామానికి చెందిన ఎండి. మహబూబ్ పాషా కుమారుడు ఎండి. అశ్రుత్‌కు దాతల సహకారంతో సమకూర్చిన వీల్ చైర్‌ను అందజేశారు.అశ్రుత్ ఇబ్బందులను గమనించి అతనికి బాసటగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సాయం అందించినట్లు రాజశేఖర్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారికి తమవంతు సాయం చేయడం సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. తమ సమస్యను గుర్తించి, స్వయంగా గ్రామానికి వచ్చి వీల్ చైర్ అందించినందుకు అశ్రుత్ కుటుంబ సభ్యులు పులి రాజశేఖర్‌కు, సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** మండలం లోని బుట్టాయిగూడెం గ్రామంలో ఆదివారం కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు, ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, జిల్లా మెంబెర్ సునార్కని రాంబాబు, కంతనపల్లి సర్పంచ్ చింత చంద్రయ్య, బుట్టాయిగూడెం ఉప సర్పంచ్ కుమ్మరి సమతసంతోష్, వార్డు మెంబెర్ కుమ్మరి కుమార్,వార్డు మెంబెర్ జాడి సమయ్య, తుడుందెబ్బ మండల అధ్యక్షులు గుండ్ల పాపారావు, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గందర్ల నర్సింగారావు, మండల యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్, బుట్టాయిగూడెం గ్రామ యూత్ అధ్యక్షులు జనగాం వసంతరావు, మండల యూత్ నాయకులు జాడి నరేష్, కుమ్మరి రవీందర్, జాడి భైరేష్, కొండగొర్ల నర్సింగరావు, కుమ్మరి కోటేష్ , సీఎం రిలిఫ్ ఫండ్ లబ్దిదారులు షేక్ తాజీన, కుందారపు సంతోష్, కుమ్మరి చింపిరక్క, కాంపెల్లి సుస్మిత, ఇట్టెం సుదర్శన్, జాడి సమ్మక్క, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే కెసిఆర్‌కు సిట్ నోటీసులు

**ప్రజాపక్షం / నల్లబెల్లి:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడంతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు . ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు . ప్రజలు ఇచ్చిన అధికారాన్ని పక్కదారి పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రతీకార చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఆధారాలు లేని ఫోన్ ట్యాపింగ్ కేసును తెరపైకి తెచ్చి విచారణ పేరుతో మాజీ సీఎం కేసీఆర్‌ను వేధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రజల దృష్టిని మళ్లించేందుకే సిట్ నోటీసుల డ్రామాకు తెరలేపిందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ , మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జిలు గందె శ్రీనివాస్ గుప్తా, గ్రామాల సర్పంచులు గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు ,సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజా ప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ నాయకులు ,అన్ని గ్రామాల గ్రామ పార్టీ నాయకులు, యువజన సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకతతోనే టిఆర్ఎస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండేళ్లలో పాలలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, ఆ వ్యతిరేకతతోనే కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ లో చేరుతున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఖాసీమ్ పల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ విధానాలు, నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా లారీ అసోసియే షన్ మాజీ సెక్రటరీ బిల్లా అశోక్ రెడ్డి, యాదవ సంఘం క్యాసియర్ మేడుదల మహేందర్, లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొడ్డు కుమార్, బొడ్డు సంపత్, ఎనగంటి రమేష్, మేకల శ్రావణ్, బొంతల పైడి తదితరులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, హామీల అమలులో విఫలమవడమే కారణంగా ప్రజలు బిఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ అభివృద్ధికి సరైన ప్రత్యామ్నాయమని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు పార్టీ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోమాజిగూడ యశోద హాస్పిటల్స్‌లో మల్టీ డిసిప్లినరీ హార్ట్ టీమ్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** యశోద హాస్పిటల్స్ హార్ట్ టీమ్ హైరిస్క్ పేషెంట్లకు కాంప్లెక్స్ మినిమల్లీ ఇన్వేసివ్ వాల్వ్ మార్పిడి, శస్త్రచికిత్స చేయడం అత్యంత ప్రమాదకరమని భావించిన పేషెంట్లకు, గుండె నిర్మాణం క్లిష్టంగా ఉన్న వారికి కాంప్లెక్స్ ట్రాన్స్ కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్మెంట్ టవర్/టవి, అడ్వాన్స్డ్ కాంప్లెక్స్ కోరోనరీ యాంజియోప్లాస్టీ కాంప్లెక్స్ చేసిన పేషెంట్లకు సమర్థవంతమైన ఫలితాలను అందించడమే కాకుండా, త్వరగా కోలుకునేలా చేస్తాయి.పీసీఐ/పిటిసిఎ ప్రక్రియలను విజయవంతంగా నిర్వహించింది.ఈ మినిమల్లీ ఇన్వేసివ్, కాథెటర్ ఆధారిత చికిత్సలుఎంపిక తీవ్రమైన అయోర్టిక్ వాల్వ్ వ్యాధి, అడ్వాన్స్డ్ కోరోనరీ ఆర్టరీ వ్యాధులు ముఖ్యంగా వృద్ధులలో, ఇతర పేషెంట్లకు సాధారణ ఓపెన్‌హార్ట్ సర్జరీ చేయడం రిస్కీతో కూడుకున్న పని. యశోద హాస్పిటల్స్



వంటి అనుభవజ్ఞులైన కేంద్రాలలో ఇటువంటి అడ్వాన్స్డ్ కాథెటర్ ఆధారిత చికిత్సలు సురక్షితమైన ప్రత్యామ్నాయాలుగా మారుతున్నాయి.ఈ ప్రక్రియలు ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు, కార్డియాక్ సర్జన్లు, ఇమేజింగ్ నిపుణులు, క్రిటికల్ కేర్ నిపుణులతో కూడిన హార్ట్ టీమ్ ఆధ్వర్యంలో జరిగాయి. సీటీ స్కాన్, ఎకోకార్డియోగ్రఫీ, ఇవిస్ లేదా ఒక్ట్ వంటి ఇమేజింగ్ పరికరాల సహాయంతో వాల్వ్ అమరిక, స్టెంట్ వేయడం అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించారు.

ఈ విజయంపై సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పంకజ్ వినోద్జరీవాలా మాట్లాడుతూ చాలా మంది పేషెంట్లు నేడు ఇతర ఆరోగ్య సమస్యల వల్ల సాధారణ సర్జరీ చేయించుకోలేని క్లిష్ట స్థితిలో ఉంటున్నారు. సరైన పేపెంట్లను ఎంపిక చేయడం మరియు టీమ్ వర్క్ ద్వారా మినిమల్లీ ఇన్వేసివ్ థెరపీలైన టవర్, కాంప్లెక్స్ పీసీఐలను అందిస్తూ, రిస్క్ ను తగ్గించి వారి రికవరీని మెరుగుపరుస్తున్నాము, అని తెలిపారు.యశోద హాస్పిటల్స్, సోమాజిగూడ అత్యాధునిక కార్డియాక్ కాథెటరైజేషన్ లాబొరేటరీలు, 24/7 ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ సదుపాయాలతో కూడిన హార్ట్ టీమ్ మోడల్ అందుబాటులో ఉంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన గుండె చికిత్సలను అందించడంలో ఆసుపత్రి తన నిబద్ధతను చాటుకుంటోంది.యశోద గ్రూప్ గురించి యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది. సమర్థవంతమైన నాయకత్వం, బలమైన యాజమాన్యం కింద, యశోద గ్రూప్ అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య చికిత్సను అందించే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రూప్ ప్రతి వైద్య విభాగంలోనూ అత్యాధునిక రోగనిర్ధారణ, చికిత్సా సేవలను అందిస్తోంది.హైదరాబాద్ లోని యశోద హాస్పిటలుకు సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్పేట్, హైటెక్ సిటీలలో 4 స్వతంత్ర వీటిలో మొత్తం 4000 బెడ్ల సామర్థ్యం ఉంది. నాణ్యత, అద్భుతమైన సేవలు, పేషెంట్ల,ఆసుపత్రులు ఉన్నాయి అని తెలిపారు.

## వాస్తవాలు నిరూపించకపోతే పరువు నష్టం దావా

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన జోడుముంతల ఎల్లయ్యకు అదేగ్రామానికి చెందిన ఓమహిళ వద్దనుండి గ్రామశివారులోని ప్రభుత్వ భూమికి సంబందించిన సర్వే నెంబరు 807/ఊ లో 112గుంటల భూమిని గతంలోనే కొనుగోలు చేసి కబ్జాలో ఉండి సాగుచేసుకుంటున్న తరుణంలో అదేగ్రామానికి చెందిన ఓవ్యక్తి తనదే భూమి అంటూ ఆరోపణలు చేస్తూ ఇబ్బందులు గురిచేస్తున్నాడని ఆదివారం గ్రామస్తుల సమక్షంలో తెలియజేశాడు. నిజనిజాలు నిరూపించకపోతే పరువునష్టం దావావేయడం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో జోడుముంతల నాగరాజు, నవీన్, సంపత్, గూటం వెంకట్రాజం,కనుకయ్య,రవిందర్,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క, సారలమ్మ హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం / వేలేరు :** మండలంలోని ఎర్రబెల్లి గ్రామ శివారులోని సమ్మక్క, సారక్క మినీ మేడారం జాతరకు గత నాలుగురోజులుగా హాజరైన భక్తులు అమ్మవార్లను దర్శించుకొని హుండీలలో వేసిన కానుకలను ఆలయ వ్యవస్థాపకులు కాలేరు పుష్పలీల చినబాబు ఆధ్వర్యంలో ఆదివారం లెక్కించగా వస్తురూపేనా, నగదు, తలనీలాలతో కలిపి మొత్తం రూ,82,200 ఆదాయం వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో చింతలతండ గ్రామ సర్పంచ్ మాలోతు రాజు, ఉపసర్పంచ్ భాస్కర్, నాగరాజు, మాజీసర్పంచ్ రాంచందర్, ఎర్రబెల్లి వార్డు సభ్యుడు శ్రీనివాస్, ఎల సమ్మయ్య, మాజీ ఎంపిటిసి సాంబరాజు, ఆంగోతు రాజు, ఎఎస్సై కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ వనదేవతల జనజాతర

**ప్రజాపక్షం/శివ్వంపేట :** వనదేవతులు సమ్మక్క, సారలమ్మలను భక్తులు దర్శించుకోగా చిన్నగొట్టిముక్ల అటవీ ప్రాంతమంతా జనజాతరగా మారింది. చిన్నగొట్టిము క్ల శివారులో పటాకుల శశికల నర్సిం హులు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవార్లకు బెల్లం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేయగా సర్పంచ్ నారాయణరావు, మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ రాజిరెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మి కాంతరావు, మాధవరెడ్డి, నవీన్ గుప్తా తదితరులు పాలొన్నారు.

# సిఎం కప్ సెలక్షన్ ఎంపిక పోటీలు

### ఎంపిడివో రామకృష్ణ



**నడికూడ /ప్రజాపక్షం :** ఈ నెల 2,3 తేదీలలో రెండు రోజుల పాటు సీఎం కప్ రెండో ఎడిషన్ నడికూడ మండల స్థాయి (టోర్నమెంట్ కం సెలక్షన్స్) క్రీడోత్సవాలు,ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నామని నడికూడ మండల ఎంపిడివొ రామకృష్ణ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ క్రింది క్రీడాంశాల్లో వివిధ గ్రామాల నుంచి క్లస్టర్ల నుంచి వచ్చే క్రీడాకారులకు పోటీలు జరుగుతాయని కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ, కరాటే, రిక్రియేషన్ గేమ్స్ మొదలైన వాటిలో సీనియర్ జూనియర్ మెన్ అండ్ వుమెన్ కేటగిరీలలో పోటీలు జడ్పిహెచ్ఎస్ నడికూడ పాఠశాలలో జరుగుతాయని, ఇందులో పాల్గొనే క్రీడాకారులు గ్రామీణ స్థాయిలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఉండాలని తెలిపారు.

# సమ్మక్క-సారలమ్మ జాతరలో మెరుగైన వైద్య సేవలు

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య



**ప్రజాపక్షం/హనుమకొండ :** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, రాష్ట్ర అధికారుల ఆదేశాలకు అనుగుణంగా మేడారం వెళ్లే భక్తులతో పాటు హనుమకొండ జిల్లాలోని సమ్మక్క సారలమ్మ జాతరలలో మెత్తం 22 ప్రదేశాలలో భక్తులకు అడిషనల్ డిఎంహెచ్‌వొ డాక్టర్ టి మదన్మోహన్‌రావు డిప్యూటీ డి ఎంహెచ్ ఒ డాక్టర్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలందించడం జరిగిందని హనుమకొండ డిఎంహెచ్‌వొ డాక్టర్ ఎ అప్పయ్య తెలియజేశారు. అడిషనల్ డిఎంహెచ్ఒ, డిప్యూటీ డి ఎంహెచ్ఒ లతోపాటు ప్రోగ్రాం అధికారులు ఈ వైద్య శిబిరాలను పర్యవేక్షించగా వైద్యాధికారులు సిబ్బంది మూడు షిఫ్టులలో పనిచేసినట్లు తెలిపారు. ఈ శిబిరాలలో మొత్తం 13,242 మందికి వైద్య సేవలు అందించినట్లు,98 మందికి గాయాలకు చికిత్స అందించినట్లు,19 మందిని ప్రత్యేక వైద్య సేవల నిమిత్తం రెఫర్ చేసినట్లు,10 మందికి కుక్క కాటుకు సంబంధించిన చికిత్స అందించి వ్యాక్సిన్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కు వెళ్లే దారిలోని బస్టాండ్, హయగ్రీవా చారి మైదానం లోని ప్రత్యేక తాత్కాలిక బస్టాండ్ రైల్వే స్టేషన్ , ఊరుగొండ, గూడపాడు ఆత్మకూర్, కటాక్షపూర్, అగ్రం పహాడ్ లతో పాటు జిల్లాలో జరిగిన మినీ జాతరలలో ప్రత్యేకమైన వైద్య శిబిరం ఏర్పాటు చేయడం, అత్యవసర సేవల కోసం 108 వాహనాలు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల పై అవగాహన నిర్వహించినట్లు అడిషనల్ డిఎంహెచ్ఒ డాక్టర్ టి మదన్మోహన్ రావు తెలిపారు.అలాగే మేడారం ప్రధాన రహదారిలో ఉన్న ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24/7 సేవలు అందించడం జరిగిందన్నారు. అడిషనల్ డిఎంహెచ్‌వొ డాక్టర్ డి మదన్మోహన్‌రావు , డిఐఒ డాక్టర్ మహేందర్, డాక్టర్ హిమబిందు,డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ ప్రభుదాస్ డాక్టర్ రుబీనా, డాక్టర్ నవీన్ డెమో అశోక్ రెడ్డి ఈ కేంద్రాలను పర్యవేక్షించారన్నారు.

# కార్పొరేట్ శక్తులకు వరాలు.. పేదలపై భారాలు

### వ్యవసాయాన్ని దివాలా తీయించే కేంద్ర బడ్జెట్

### ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు వరాలు కురిపించి పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు వేసే విధంగా ఉందని, నిత్యావసర వస్తువుల నియంత్రణకు కనీస చర్యలు లేవని ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రచార ఆర్భాటంతో ఆదివారం ప్రవేశపెట్టిన రూ.51 లక్షల 50 వేల కోట్ల బడ్జెట్ పేరుకే గొప్పగా ఉన్నది తప్ప ఆచరణలో దేశాన్ని వ్యవసాయ రంగాన్ని ప్రజలను ఆదుకునే విధంగా లేదని, గతంతో పోల్చుకుంటే గ్రామీణ ఉపాధికి, వ్యవసాయ రంగానికి కోతలు విధించారని, ధరల స్థిరీకరణ లేదని, వికసిత్ భారత్ అం టూనే కార్మిక, రైతు కూలీల వ్యతిరేక విధానాలను తీసుకు వస్తూ ప్రజల నడ్డి విరిచే విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారని, పెట్టుబడిదారులకు, ధనిక వర్గాలకు అనేక రాయితీలు కల్పించారని, బడ్జెట్‌లో సమతుల్యత లోపించిందన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెప్పే స్వదేశీ నినాదాన్ని వికసిత్ భారత్ నినాదాన్ని ప్రతిబింబించే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయాలని, రైతు కార్మిక కూలీల వ్యతిరేక విధానాలను మానుకొని ఉత్పత్తి రంగాన్ని ఉపాధిని పెంపొందించే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన హైకోర్టు జడ్జిలు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని హైకోర్టు జడ్జీలు సృజన, రాణీ కుటుంబసమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేష వస్త్రాలను బహుకరించారు. ఆలయ విశిష్టతను శిల్పకళ ప్రాముఖ్యతను, టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. వారి వెంట కోర్టు, రెవెన్యూ, పోలీస్ దేవాదాయ శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్‌లు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో విద్యుత్ విజయం

### ఎన్‌పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ :** ఆసియాలోనే అతిపెద్ద జాతర మేడారం మహా జాతరలో విద్యుత్ సరఫరాను విజయవంతంగా నిర్వహించినట్లు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, లక్షలాది భక్తులకు జాతర ఆద్యంతం నిరంతర విద్యుత్ సరఫరాను అందించగలిగామని ఆయన పేర్కొన్నారు. సిఎండి మేడారం లోనే బస చేసి, స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. మేడారం అంతటా కలియతిరుగుతూ, ఎప్పటికప్పుడు సిబ్బందికి తగిన సూచనలు జారీ చేస్తూ సరఫరాలో అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా వెనుక ప్రతి అధికారి, ఉద్యోగి అంకితభావం ఉంది. అహర్నిశలు నిబద్ధతతో కష్టపడి జాతర విజయవంతం కావడానికి తోడ్పడిన వారందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు. మేడారం తల్లుల దీవెనలు, సిబ్బంది సమష్టి కృషితో, ఇతర అన్ని శాఖలతో సమన్వయం సాధిస్తూ ఈ విజయం సాధ్యమైందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే ప్రతి జాతరను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రం రజిని ఫెర్టిలిటీ సెంటర్‌లో శ్రీ లక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బంగారి స్వామి, వారి సతీమణి రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్‌పర్సన్, సీనియర్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారు రజినీ ప్రియదర్శినిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. గత 5 సంవత్సరాలుగా ఈ ఉచిత ఇన్ఫర్టిలిటీ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలుపుతూ ప్రతి యేటా శిబిరానికి వచ్చే వారి సంఖ్య పెరుగుతూ వస్తోందని తెలిపారు.

## అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఎపి సిఎం చంద్రబాబు నాయునిపై వైసిపి నాయకుడు అంబటి రాంబాబు పరుష పదజాలం వాడడం తగదని వెంటనే రాంబాబుపై చర్యలు తీసుకోవాలని టిడిపిమండల అధ్యక్షుడు ల్యాబ్ వెంకన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో టిడిపిపార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబును దూషిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు ఉపేందర్, ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణుల నిరసన ధర్నా

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మాజీ సిఎం కెసిఆర్‌ను సిట్ విచారణకు రమ్మని నోటీసులు ఇవ్వడం తగదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి నవీన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుమేరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశానుసారం మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బల అశోక్‌రెడ్డి, వేణు, శ్రీనివాస్, కర్ణాకర్, ఉప సర్పంచ్ కిరణ్, మహేందర్ నాయక్, వెంకన్న, ఉపేందర్, ప్రదీప్, నారాయణ, సురేష్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, రవి, సురేష్, గణేష్, రాజ మహమ్మద్, శ్రీకాంత్, అనిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ వేధింపులుగా చిత్రీకరించడం బిఆర్ఎస్ నాటకం

**ప్రజాపక్షం/జనగామ:** చట్టపరమైన సిట్ విచారణలను రాజకీయ వేధింపులుగా చూపిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని డిసిసి అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మి నారాయణ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం పాలనలో జరిగిన అనేక అక్రమాలు, అవినీతి ఆరోపణలపై విచారణ జరుగడం సహజ ప్రక్రియ అని, చట్టం ముందూ ఎవరైనా సమానమేనని స్పష్టం చేశారు. దాన్ని రాజకీయ వేధింపులుగా చూపించడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలను మానుకుని ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని సూచించారు.

## సీటింగ్ నోటీస్‌పై టిఆర్ఎస్ నాయకులు నిరసన

**ప్రజాపక్షం/రేగోడ్ :**మండల కేంద్రలో ని ఆదివారం గాంధీ చౌక్ వద్ద టిఆర్ ఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సీటింగ్ నోటీస్ పై నల్ల బడ్జిలతో నిరసన తెలిపారు అనంతరం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చయ్య మాట్లాడుతూ రాజకీయ కక్షలతోని నోటీసులు పంపిస్తున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని అన్నారు ప్రభ్వునికి వ్యతిరేకంగా వివేధనాలు చేశారు ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ చైర్మన్ రాజు యాదవ్ టిఆర్ ఎస్ మాజీ సర్పంచ్‌లు రమేష్ నర్సింలు మాజీ ఎంపీటీసీ నర్సింలు నాయకులు రాయచోటి సుభాష్ రాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నల్లజెండాలతో శాంతియుత నిరసన

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై సిట్ విచారణకు నిరసనగా బిఆర్ఎస్ నర్సంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని లక్నేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిల పిలుపుమేరకు నల్లజెండాలతో ఆదివారం శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల పార్టీ కన్వీనర్ కోమాండ్ల గోపాల్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు, క్లస్టర్ ఇన్చార్జీలు కొడారి రవి,మోటూరి రవిలు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడం అంటే తెలంగాణ సమాజాన్ని మొత్తం అవమానపరచడమే అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ గారికి సిట్ నోటీసులు పంపించి ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాడని ఈ చర్యను తెలంగాణ సమాజం మొత్తం వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్చార్జీలు కట్ల



సుదర్శన్ రెడ్డి, బండారి రమేష్, లక్నెపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పాతకాల కోమ్మాలు, మండల యూత్ అధ్యక్షుడు గన్న రాజేష్ రెడ్డి, గాదం రాజ్ కుమార్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు మంచిక హరీష్, పెండ్యాల స్వామి, భగ్గి రాజు, తూత్తూరు రమేష్, పెండ్యాల మునీందర్, మిట్టగడుపుల చిరంజీవి, అల్లె రవికుమార్, బీరం మాధవరెడ్డి, కోమల్ల భాస్కర్ రెడ్డి, అల్లె రాజు, బండారి రమేష్, చిన్నపెల్లి నర్సింగం, పత్రి కుమారస్వామి,యశోద హరీష్, కొమ్మ రవి, గజ్జి రాము, చుండు ప్రశాంత్ పాల్గొన్నారు.

# బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బంది

**ప్రజాపక్షం/మేడారం/మంగపేట:**మేడారం మహా జాతర సమ్మక సారక్క జాతర ముగిసి ఒకరోజు తిరగకముందే ఆదివారం రోజు భక్తులు తిరుగు ప్రయాణానికి ఆర్టీసీ బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతరకు ఇబ్బందులు ఎదుర్కొనుటకే వచ్చామని, ప్రయాణికులను పట్టించుకునే నాధుడే కరువైనారు. ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమనీ ప్రయాణికులు అనుకుంటున్నారు. దూర ప్రాంతానికి పోయే భక్తులు మేడారంలో ఇరుక్కుపోయి వారి వారి గమ్యస్థానాలకు చేరుకోవాలంటే నానా అవస్థలు పడుతున్నారు. బస్టాండులో ఉన్న బస్సులను ఎక్కడికక్కడ అధికారులు నిలువరిస్తున్నారు. ప్రజలు అనేక తంటాలు పడుతున్నారు. చంటి పిల్లలు ఏడుస్తున్నారు. పట్టించుకునే ప్రభుత్వ అధికారులు , ప్రజా ప్రతినిధులు



లేరని జాతరకు ఎందుకచ్చామని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం కానీ ప్రజా ప్రతినిధులు కానీ మేడారం మహా జాతర నుండి ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చేట్లు ఏర్పాట్లు చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

# కెసిఆర్‌పై సిట్ విచారణ చేపట్టడం సిగ్గుచేటు: ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/జనగామ:** మాజీ సీఎం కేసీఆర్‌పై ఫోన్ ట్యాపింగ్ కేసు పేరిట సిట్ విచారణను చేపట్టడం సిగ్గుచేటని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైన సీఎం ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్‌పై నోటీసులు ఇస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలలో పట్టణ ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. రైతులకు వెంటనే రైతు బంధు అమలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ నాయకులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# మానుకోటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### ద్విచక్రవాహనాలతో ర్యాలీ

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిరవహించి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మకు శవ యాత్ర నిర్వహించి దహనం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం సెంటర్‌లో రాస్తా రోకో నిర్వహించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ ఎంపి మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్‌పై అక్రమంగా కేసు పెట్టి సిట్ పిలవడాన్ని నిరసిస్తూ పరిపాలన చేతకాని



కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలను ఇబ్బందులు పెట్టాడానికి ప్రయత్నిస్తున్నారని వారు విమర్శించారు. కెసిఆర్ జోలికి వస్తే రా ష్ట్ర అగ్నిగుండంగా మారస్తామని వారు హెచ్చరించారు. బి ఆర్ఎస్ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, యుత్ అ ధ్యక్షులు యళ్ళ మురళీధర్ రెడ్డి, భూక్య నెహ్రు నాయక్, నాయని రంజిత్, సుధగాని మురళి గౌడ్‌చ లూనావత్ అ శోక్ నాయక్, తేళ్ళ శ్రీనివాస్‌చ ఎండి ఫరీద్, బూర్ల ప్రభాకర్ గౌడ్, మహబూబ్ పాషా. పళ్ళ రామచంద్ర రెడ్డి. పొ న్నాల యుగేందర్. షకీల్. జాన్నే నవీన్,ఎండి రాఫీక్ ,గా రుమానాది రాజేష్,తూముయశ్వంత్,జాకీర్,పాల్గొన్నా రు.

## విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రభుత్వ విద్యారంగానికి బడ్జెట్లో కనీసం 15శాతం నిధులు కెటాయించి బలోపేతం చేయాలని విద్యా పరిరక్షణ కమిటి రాష్ట్ర నాయకులు నరసింహారెడ్డి, లింగారెడ్డి, తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాల వల్ల సంక్షోభం లోకి కూరుకుపోతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నర్సింహారెడ్డి, అధ్యక్షులు రాజు, సహాధ్యక్షులు జగ్గారెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, చొక్కయ్య, యాదగిరి, స్టీఫెన్, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## కెసిఆర్‌కు సిట్ నోటీసులపై భగ్గుమన్న బచ్చన్నపేట

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మాజీ సిఎం,బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సిట్ విచారణ పేరుతో నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బచ్చన్నపేట మండల కేంద్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రధాన చౌరస్తాలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ కక్షతోనే కెసిఆర్‌ను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అద్యక్షుడు ఎండీ ఫిరోజ్, సీనియర్ నాయకులు సిద్దిరాం రెడ్డి, మహేందర్ రెడ్డి, అజీమ్, పరుశరాములు, నరేందర్, కర్ణాకర్, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కట్కూరు ఉన్నత పాఠశాలలో 200102 పదోవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. 24 ఏళ్ల తర్వాత చదివిన పాఠశాలలో కలుసుకుని చిన్ననాటి బాల్యస్మృతులు గుర్తు చేసుకున్నారు. ఆనాటి గురువులు సరస్వతి, రాములు, బాలనర్సయ్య, బాల్‌రెడ్డి, నరసయ్యలకు పాద పూజ చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజు, సుధీర్, సాయిబాబా, లక్ష్మి నారాయణ, ప్రవీణ్, పద్మ, అనిల చంద్ర, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శత రుద్రాభిషేకం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** శ్రీరామ లింగేశ్వర స్వామివారి పుష్కరయుక్త మహాకుంభాభిషేకం మహోత్సవం సందర్భంగా రెండో రోజు దేవాలయంలో ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమంతోపాటు శత రుద్రాభిషేకం, హోమం, వేద పారాయణం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ అప్పయ్య శాస్త్రి, దేవస్థాన చైర్మన్ రామిని రాజేశ్వర్, హరిశ్చంద్ర గుప్త, మల్లేశం, శ్రీనివాసులు, ప్రభాకర్, మహేశ్వర్, పాల్గొన్నారు.

## కెసిఆర్ ను మానసిక క్షోభకు గురి చేసేందుకే సిట్ నోటీసు



**ప్రజాపక్షం/నర్సాపూర్:**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మానసికంగా ఇబ్బంది పెట్టేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ కు సీట్ విచారణ పేరుతో నోటీసు ఇవ్వడం జరిగిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి మండిపడ్డారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సీట్ విచారణ పేరుతో నోటీసులు ఇచ్చి దర్యాప్తుకు రావాలని పిలవడాని నిరసిస్తూ నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ ధర్నా రాస్తారోక్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ పైన పగ తీర్చుకోవాలనే ఉద్దేశంతో రాజకీయంగా ప్రజల్లో ఉంటున్న కెసిఆర్ కు సీట్ నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. 65 సంవత్సరాలు నిండిన కెసిఆర్ ను ఇంటికి వెళ్లి విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కావాలని ఇబ్బంది పెట్టాలనే ఆలోచనతోన కెసిఆర్ ఎర్రవల్లిలో ఉన్నారని తెలిసిన అక్కడికి వెళ్లకుండా జూబ్లీహిల్స్ నంది నగర్ లోని కెసిఆర్ ఇంటి గోడ పై నోటీసులు అతికించడం హేయమైన చర్యా అని ఆమె అన్నారు. రాజకీయ గా కక్షపూరితంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని అన్నారు. ఈ రాస్తారోక్ వల్ల ఎక్కడి వాహనాలు అక్కడే ఆగి ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడడంతో ఈ విషయం తెలుసుకున్న ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తన బలగాలతో సంఘటన స్థలానికి చేరుకొని ఎమ్మెల్యే సునీత రెడ్డికి బిఆర్ఎస్ నాయకులకు నచ్చజెప్పి రాస్తారోక్ విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సింగయ్యపల్లి గోపి, మన్సూర్, అశోక్ గౌడ్, నయీముద్దీన్, సత్యం గౌడ్, షేక్ హుస్సేన్, శివకుమార్, బాల్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు మధుకర్ రెడ్డి,కొండల్ రెడ్డి, తారా సింగ్, రాము నాయక్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మి నృసింహ ఆలయంలో భక్తుల రద్దీ

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో అతి పురాతన ఆలయం మల్లూరు శ్రీ హేమచల కొండల్లో వెలసిన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల ఆలయానికి భక్తుల రద్దీ ఆదివాసీ గిరిజన మేడారం జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో బూర్గంపహాడ్ రహదారి అనుకోని ఉన్నా మల్లూరులో వెలసిన హేమచల కొండకు భక్తుల తాకిడి పెరిగింది. భక్తులు నృసింహ స్వామికి కొబ్బరికాయలు కొట్టి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఈఓ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూ లైన్ త్రాగునీరు అన్నదానం వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.

## శ్రీ జగదాంబ సంతు సేవాలాల్ నాలుగో వార్షికోత్సవం

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని ఆదివారం షౌకత్ పల్లి గ్రామంలో బంజారుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ జగదాంబ సంతు సేవాలాల్ మహారాజ్ ఆలయ 4వ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మడావత్ సునీత బాబు నాయక్‌ల ఆధ్వర్యంలో అమ్మవారికి వెండి కిరీటాన్ని బహుకరించగా బంజారా మహిళల నృత్య ప్రదర్శన మధ్య గ్రామంలో ఊరేగింపుగా ఆలయానికి తీసుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పం చ్ సూర రాములు, గ్రామస్తులు సూర్య నాయ క్, రాజు నాయక్, భాస్కర్ నాయక్,నరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను విమర్శిస్తే ఆకాశంమీద ఉమ్మేసినట్టే..

### శివ్వంపేటలో బిఆర్ఎస్ నాయకుల నిరసనలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మాజీసిఎం కెసిఆర్‌ను విమర్శిస్తే ఆకాశంమీద ఉమ్మేసినట్టేనని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రమైన శివ్వంపేటలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కెసిఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని పూర్తిగా తప్పుపట్టారు. ఈ సందర్భంగాబిఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణా గౌడ్, మాజీ జెడ్‌పిటిసిపబ్బమహేశ్‌గుప్తా, మాజీ ఎంపిపికల్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా కెసిఆర్‌ను బద్నాం చేయడానికి చేసిన కుట్రనే సిట్ నోటీసులు ఇవ్వడమని విమర్శించారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించి ఓట్లు అడగాలి కానీ ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బందులు పెడుతూ రాజకీయం చేయడం సరైంది కాదన్నారు. ప్రజల ఇబ్బందులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో 166 మంది ఎన్నికల్లో పోటీ

**ప్రజాపక్షం / భూపాలపల్లి:**భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 230 నామినేషన్లు దాఖలు కావడంతో అందులో పరిశీలన అనంతరం 166 మంది అభ్యర్థులు భరిలో ఉన్నారు. అందుల్లో బిజెపి26, సిపిఐ నుండి 4, కాంగ్రెస్ నుండి 44 మంది, బిఆర్ఎస్ 66 మంది, ఇండిపెండెంట్‌లు10 మంది మున్సిపల్ ఎన్నికల భరిలో నిలవ నున్నారు. మెత్తం వివిధ పార్టీ నుండి 166 మంది ఎన్నికల పోటీలో నిలవనున్నారు.ఇదీలా ఉంటే భూపాలపల్లి పురపాలక సంఘంలో 30 వార్డులు ఉండగా అందులో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలలో అధిక పోటీ నెలకొన్నది. బిఆర్ఎస్‌లో 66 నామినేషన్‌లు,కాంగ్రెస్‌లో 44 మంది నామినేషన్ లు చేశారు. ఒక్కోక్క పార్టీలో ఇద్దరు, ముగ్గు రు పోటీలో ఉన్నారు. బిఆర్ఎస్‌లో చాలా రెబల్ బెడద ఎక్కువగా కనిపిస్తుంది. 2వ స్థానంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు.

**బీఫారం ల కోసం అభ్యర్థుల ఆరాటలం :**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలనుండి వార్డుకు ఇద్దరు,ముగ్గురు పోటీలో ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు బిఫారమ్ కోసం కష్టాలు పడుతున్నారు. ప్రతి పార్టీ నుండి ఒక్కరికి మాత్రమే పార్టీ టికెట్ ఇవ్వడం జరుగుతుంది.దీంతో బి ఫారమ్ కోసం నాయకులు గాడ్ ఫాదర్‌ల చుట్టు తిరుగుతూ తనకే పార్టీ బిఫారం దక్కించుకోవాలని పడరాని పాట్లు పడుతున్నారు.చివరకు బి ఫారమ్ దక్కించుకునేది ఎవరనేది 3న జరిగే విత్‌డ్రా వరకు వేచి చూడాలి.

**జోరందుకున్న ప్రచారం:**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్లు ముగియటం తో పట్టణంలో ప్రధాన పార్టీలు కాంగ్రెస్,కమ్యూనిస్టులు,బిఆర్ఎస్ పార్టీలు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.ఆది వారం కాంగ్రెస్,ఉమ్మడి కమ్యూనిస్టులు భూపాపల్లి 3, సిఆర్‌నగరబాంబుల గడ్డ 3వ వార్డులతో పాటు 4,5,6 వార్డులలో ప్రచారం నిర్వహించారు.అదే విధంగా బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కూడా తన ప్రచార హస్తాలను సందిస్తున్నాయి.దీంతో భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రాచారం ఊపందుకున్నది.

# పరిపాలన చేతగాకనే కక్ష సాధింపు చర్యలు

### మాజీ ఎమ్మెల్యే సతీష్‌బాబు

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** కెసిఆర్ పై కక్షసాధింపు చర్యలను నిరశిస్తు అదివారం హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. హుస్నాబాద్ పట్టణంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున శివారు గ్రామమైన పోతారం( ఎస్ ) గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీస్‌బాబు పార్టీ కార్యకర్తలతో కలిసి నల్ల బాడ్జి లతో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా సతీష్‌బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెంది ప్రభుత్వం తన వైఫల్యాలాను కప్పిపుచ్చుకునేందుకే ముఖ్య మంత్రి రేవంతురెడ్డి తెలంగాణ గుండె చప్పుడైన తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చెంద్రశేఖర్‌రావు పై అక్రమ కేసులు పెట్టి సీట్ నోటీసులు జారీ చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండి్డపడ్డారు. తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన నాయకుడిని లక్ష్యం చేసుకోవడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని అయన అరోపించారు. రేవంతు రెడ్డి రెండు ఏళ్ల పాలనలో కాంగ్రేస్‌ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడ అమలు చేయలేదని అరోపించారు. రైతులకు ఎరువులు , రైతు బంధు, నిరంతర కరంటు ఇవ్వకుండ పాలన పై దృష్టి పెట్టకుండ ప్రతిపక్షాలను అణచివేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రతి పక్షాలను ఎంత అనగదోక్కుతే అంతే అంత ప్రజలు తిరుగు బాటు చేస్తారని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ చెంద్రయ్య, మార్కెట్‌కమీటి మాజీ చైర్మెన్ తిరుపతిరెడ్డి, వెంకటరాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్ మాజీ కౌన్సిలర్లు పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# సిట్ నోటీస్ కక్ష సాధింపు చర్యలో భాగమే..



**ప్రజాపక్షం/బెజ్జంకి:**సిట్ నోటీసు కక్ష్య సాధింపు చర్యలో భాగమేనని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఇంటికి సిట్ నోటీసు అంటిచడం అవమానించడమేనని అన్నారు.బొగ్గు కుంబకోణం,జల దోపిడిపై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాన్ని తట్టుకోలేకనే కేసిఆర్‌పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.రానుంది కేసిఆర్ ప్రభుత్వామేనని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్,బిగుళ్ళ మోహన్,నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్తా,బోయినిపల్లి శ్రీనివాస్ రావు,ఎల శేఖర్ బాబు,కవ్వంపల్లి శ్రీనివాస్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నాం

### మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నామని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ విషయంపై ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, కేసిఆర్ పై పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, సిట్ నోటీసులు పూర్తిగా ప్రజల దృష్టిని మళ్లించే కుట్రలో భాగమేనని విమర్శించారు. రాష్ట్రాన్ని సాధించి,రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నాయకుడిపై ఇలాంటి చర్యలు ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రచారానికి రావడం చరిత్రలో లేదు. ఈసారి ఎన్ని ఓట్లు పెట్టిన, ఎ న్ని తాయత్తులు కట్టుకున్న ఈసారి మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌ డ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్న మల్లారెడ్డి మృతి

**ప్రజాపక్షం/తొర్రూరు :** మండలంలోని చెర్లపాలెం గ్రామ మాజీ సర్పంచ్ చిన్న మల్లారెడ్డి మృతి చెందడం బాధాకరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. చిన్న మల్లారెడ్డి మృతి చెందిన విషయాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరాజేందర్‌రెడ్డి తెలుసుకొని గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిన్న మల్లారెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చిన్నమల్లారెడ్డి మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు కోసమే కెసిఆర్‌ను విచారణ

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఉద్యమనేత, మాజీ కేసీఆర్ కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ పేరుతో కక్ష సాధింపు కోసమే అక్రమ కేసు విచారణ జరుపుతున్నారని మాజీ జెడ్పీటీసీ బొల్లం అజయ్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం కేసీఆర్‌పై అక్రమంగా సిట్ కేసుల విచారణకు వ్యతిరేకంగా అజయ్, కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బైఠాయించి సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ విజయ్, నాయకులు కిరణ్‌కుమార్, అయిలయ్య, రాజేందర్, పరుశరాములు, హరీష్‌గౌడ్, రఘు, కుమార్, సాంబ, తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండలకేంద్రంలోని ఎర్రాయునికుంట నల్లపోచమ్మ పరిధిలో నివాసముంటున్న పానెం రాములు మరణించగా ఆదివారం గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించారు.నిరుపేద కుటుంబానికి చెందిన రాములు అనారోగ్యంతో మృతి చెందగా తెలుసుకున్న వార్డు సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వార్డు సభ్యులు గడ్డం స్వామి,రాజమౌళి,మహ్మద్, నడ ల్లబూగ సమ్మయ్య,చంద్రశేఖర్,కాంగ్రెస్ నాయకుడు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో స్టేట్ లెవెల్ డాన్స్ కాంపిటీషన్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక సుభాష్ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ఆదివారం తెలంగాణ స్టేట్ లెవెల్ డాన్స్ కాంపిటీషన్ దుర్గం రమేష్ ఇండియన్ డాన్స్ అకాడమీ, జిల్లా డాన్స్ యూనియన్ సహకారంతో రాష్ట్ర రాష్ట్రస్థాయి డ్యాన్స్ కాంపిటీషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కాంపిటీషన్ కు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి దాదాపు 300 మంది కళాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వివిధ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గాయ్స్, డాన్స్ అకాడమీ గణేష్, నాని, శేఖర్, కళ్యాణ్, నరేష్, రాకేష్, కాటారం రాకేష్, రాపర్తి పవన్, శాంతి అనిల్, రఘు మహేష్, మాస్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తిపీఠానికి వచ్చే భక్తులకు అష్ట ఐశ్వర్యాలు..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శక్తిపీఠానికి వచ్చే భక్తులకు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ అన్నారు. ఆదివారం శక్తిపీఠం అర్చకులు కమలేష్‌పండిత్, కపిల్‌జ్యోషి చేతులమీదుగా బగలాముఖి అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించారు. శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హవనము అత్యంత వైభవంగా నిర్వహించి హవన బస్వముతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు.

## దుబ్బాకలో ఒక్క నామినేషన్ ఉపసంహరణ

ప్రజాపక్షం/దుబ్బాక : దుబ్బాక మున్సిపాలిటీలో 20 వార్డులకు 157 మంది అభ్యర్థులు వేసిన 253 నామినేషన్ పత్రాలను శనివారం ఎన్నికల అధికారులు పరిశీలించారు. ఆదివారం 10వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన మాధవి ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల సహాయ అధికారి, దుబ్బాక మున్సిపాలిటీ కమిషనర్ రమేష్‌కుమార్ తెలిపారు. మూడవ తేదీ లోపు నామినేషన్ వేసిన ఆయా అభ్యర్థులు తమ బీఫామ్‌లను అందజేయాలని అభ్యర్థులకు సూచించారు.

## బిఆర్ఎస్ గోలి మమత ఇంటింటి ప్రచారం

ప్రజాపక్షం/గజ్వేల్ : గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు అభివృద్ధి కోసం తనను గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి గోలి మమత సంతోష్‌గుప్త పేర్కొంటూ ఆదివారం ఇంటింటి ప్రచారం విస్తృతం చేశారు. గత ప్రభుత్వ హయాంలో గజ్వేల్ అన్ని రంగాల్లో ముందంజ, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సమస్యలు పేరుకుపోయినట్లు స్పష్టం చేశారు. దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించే తనను గెలిపించాలని అభ్యర్థించారు. ముఖ్యంగా సామాజిక సేవా కార్యక్రమాలతో వివిధ రకాలుగా పేదల అభ్యున్నతికి కృషి చేస్తుండగా, వార్డులో అంతర్గత రోడ్ల అభివృద్ధి, తాగునీరు, విద్యా, వైద్యం సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజాపక్షం/పాపన్నపేట : పాపన్నపేట ఉన్నత పాఠశాలలో 2002–03 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం లక్ష్మి నగరంలో జరిగింది. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు బాలయ్య, మోహన్ రాజు, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, శ్రీధర్ రావు, విఠలేశ్వర్‌లను సన్మానం చేశారు. వేదికపై పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు పూర్వవిద్యార్థులు కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను నర్సింలు, నరేష్, అనిల్, అబిద్, సాయికృష్ణ, నవీన్, దయానంద్, రమాదేవి, విజయలక్ష్మి, నిరోష ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## బిఆర్ఎస్ నేతల నిరసనలు

ప్రజాపక్షం/సిద్దిపేట : బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సిట్ విచారణ పేరిట వేధింపులకు గురిచేయటాన్ని నిరసిస్తూ నియోజకవర్గంలోని సిద్దిపేట అర్బన్,చిన్నకోడూరు,నంగునూరు, నారాయణరావుపేట. సిద్దిపేట రూరల్ మండలాల్లో బిఆర్ఎస్ నేతలు నిరసన ర్యాలీలు, రాస్తారోకోలు చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసంద దర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ కెసిఆర్‌ను సిట్ విచారణ చేయటం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# చరిత్రాత్మక బడ్జెట్‌తో దేశం ఆర్థికంగా బలోపేతం

### బిజెపి జిల్లా ప్రబారి సంగప్ప,జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ చారిత్రాత్మకమైనదని,దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే బడ్జెట్ అని సిద్దిపేట జిల్లా ప్రబారి సంగప్ప జన్వాడే,బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్‌లు అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బడ్జెట్‌లో రైతులు,మహిళలు,చిరువ్యాపారులు,పారిశ్రామికవేత్తలకు ఎంతో మేలు చేసేలా రూపకల్పన చేయబడిందన్నారు. ముఖ్యంగా పేదలు,మధ్యతరగతి ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. తాజా బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారని,వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుతో ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతర్జాతీయంగా ట్రంప్ విధిస్తున్న ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ,దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ త్వరలోనే భారత్‌ను ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టే దిశగా ప్రధాని నరేంద్రమోడి ముందుకు సాగుతున్నారని తెలిపారు. తెలంగాణలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తొమ్మిది కేంద్రీయ విద్యాలయాలు,పదహారు జవహార్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ చర్యలతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య మరింత చేరువవుతుందన్నారు. ఈ సమావేశంలో సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్,నాయకులు వెంకటేశం, నరేష్, సంతోష్, పవన్‌తేజ్‌రెడ్డి, గణేష్,మహేందర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తున్నందుకే బిఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

ప్రజాపక్షం/గజ్వేల్ : కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై నిలదీస్తున్న బిఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి అక్రమ కేసులు నమోదు చేయిస్తుండగా, ఫోన్ ట్యాపింగ్ పేరుతో సిట్ గులాబి అధిపతి కేసీఆర్ ను వేధించడాన్ని తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని అహ్మదీపూర్ లో పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధికి చిరునామాగా నిలిచిన కేసీఆర్ దేశంలోనే రాష్ట్రాన్ని మోడల్ గా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేశారు. అలాంటి కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇస్తూ ఇబ్బందులకు గురి చేయడం సిగ్గుచేటు కాగా, ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. కెసిఆర్ అంటేనే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లని, వీటి నిర్మాణంతో పసిడి పంటలు పండినట్లు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలకు తెరలేపినట్లు ఎద్దేవా చేశారు. ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ వయస్సును గౌరవించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా వేధింపులకు గురిచేస్తూ మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బిఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నట్లు తెలిపారు. అయితే ప్రజలు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టగా, మున్సిపల్ ఎన్నికల్లో సైతం తిరిగి అదే పునరావృతం అవుతుందని అన్నారు. అంతేకాకుండా అక్రమ కేసులకు కెసిఆర్ తోపాటు బిఆర్ఎస్ నేతలు, శ్రేణులు భయపడరని స్పష్టం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ కుంభకోణాలు వెలికితీస్తూనే ఉంటామని వివరించారు.

# ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్

ప్రజాపక్షం/గజ్వేల్ : గులాబీ అధిపతి కెసిఆర్ కు సిట్ నోటీసులతో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నట్లు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శన చేపట్టడంతో పాటు ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడంతో పాటు కెసిఆర్ కు అనుకూలంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మచ్చలేని చంద్రుడిని అక్రమ కేసులతో వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. యావత్తు తెలంగాణ సమాజం భగ్గుమనగా, కేసీఆర్ ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండమతుందని హెచ్చరించారు. పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. చట్టం మీద గౌరవంతో కేసీఆర్ విచారణకు హాజరు కాగా, ఆయన జోలికి వస్తే రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి ప్రజలే సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దరిద్రపు కాంగ్రెస్ గద్దెనెక్కి రెండేండ్లు కాగా, ఏ ఒక్క హామీ సరిగ్గా అమలు చేయలేదని అన్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి బూటకపు మాటలు, మోసపు చర్యలతో పబ్బం గడుపుతున్నట్లు ఎద్దేవా చేశారు. రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతతో డైవర్షన్ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అమరావతి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, నేతలు మద్ది రాజిరెడ్డి, బొగ్గుల చందు, నర్సింగరావు, మరికంటి కనకయ్య, బీరయ్య యాదవ్, గుంటుకు రాజు, రహీం, సంతోష్, వెంకటేష్, గడియారం చారి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ప్రజాపక్షం/మెదక్ : సీఎం రేవంత్‌రెడ్డి విచారణ పేరుతో కేసీఆర్ పై ప్రతీకార రాజకీయాలు చేస్తుందని,కేసీఆర్‌ని టచ్ చేస్తే తెలంగాణ అగ్నిగుండమే అవుతుందని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, మెదక్ ఎన్నికల ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బిఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు సిట్ పేరుతో నోటీసులు జారీ చేశారని తెలిపారు. ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని విష రాజకీయాలు చేసినా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నేత కేసీఆర్ అని స్పష్టంచేశారు. నోటీసులు, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేసీఆర్ ఏ తప్పు చేయలేదని, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూడడంతో యూరియా దొరకని పరిస్థితి నెలకొందని చెప్పారు. ఐదవ వార్డ్ లో మామిళ్ళ ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్ ప్రచారానికి వెళితే, మల్యాజ్ గిరి నుంచి వచ్చిన గుండాలు కారులో వెంబడించి భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ మీడియా సమావేశంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, నాయకులు అహ్మద్, ఖురేషి, నరేష్, శంకర్, నాయకులు రాజు రాధా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతల ధర్నా



ప్రజాపక్షం/పాపన్నపేట : కేసీఆర్ పై సిట్ విచారణ చేయడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ ఎల్లాపూర్ అధ్యక్షులు పుట్టి సిద్ధయ్య, యూత్ నాయకులు అజయ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సిట్ విచారణ పేరిట మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం పై మెదక్‌బొడ్మట్‌పల్లి ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేసారు. రేవంత్ కు సీఎం సీటులో కూర్చునే అర్హత లేదని, ఎన్నికల ముందు రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంత్రివర్గంపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై సిట్ విచారణ జరపాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించినందుకు ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేయని ప్రభుత్వంపై సిట్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇట్టి ధర్నాలో మండల నాయకులు నిరుడి సత్యం, తాడేపు మహిపాల్, ఎల్లాపూర్ నాయకులు పట్నం శ్రీనివాస్, రమేష్, అమృత, జైపాల్, గొల్ల శ్రీనివాస్, పుట్టి రవి, కిషన్, శ్రీనివాస్, నిరుడి రవి, నర్సిములు, అఖిల్, మాలేశం, సురేష్, కిష్టయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిట్ పేరుతో కక్ష సాధింపు

### బిఆర్ఎస్ నాయకుల రాస్తారోకోలు నేతలు

ప్రజాపక్షం/రామాయంపేట: మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ పేరుతో కక్ష్యసాదింపు చర్యలకు పాల్పడుతుందని బిఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, జితెందర్‌గౌడ్, సుప్రభాత్‌రావులు ఆరోపించారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని పోలీసులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా ఆదివారం రామాయంపేట మండలంలో బిఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. మండలంలోని అక్కన్నపేట, కోనాపూర్, రామాయంపేట పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మెదక్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకోవడంతో బిఆర్ఎస్ నాయకులు పోలీసులకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు మాత్రం అడ్డుకున్నారు. కాని కోనాపూర్‌లో మాత్రం బిఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని తగులబెట్టారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ రవీందర్‌రెడ్డి, యాదగిరి, విజయలక్ష్మీ, ప్రభావతి, ఉమా మహేశ్వర్, నర్సారెడ్డి, కొండల్‌రెడ్డి, హైమద్, మల్లేశం యాదవ్, రవి, శ్రీకాంత్‌సాగర్, సుదాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, చంద్రం, రమేష్, హసొద్దీన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విచారణ పేరిట రాజకీయ వేధింపులకు గురిచేయటం తగదు

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

ప్రజాపక్షం/సిద్దిపేట : బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను సిట్ విచారణ పేరిట రాజకీయ వేధింపులకు గురిచేస్తున్నారని సిద్దిపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నిరసన ర్యాలీలు, రాస్తారోకోలతో, సిఎం దిష్టిబొమ్మ దహనాలతో పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు నల్ల జెండాలతో పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధానకేంద్రాల్లో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సిట్ విచారణ పేరిట మాజీ సిఎం కెసిఆర్‌ను వేధించటం సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్య విచారణల పేరుతో ప్రతిపక్ష నాయకుల పేరుతో ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేయటం అసహ్యకరమన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్‌ను సిట్ విచారణ పేరిట వేధించటంతో తెలంగాణ పల్లెలు కన్నీరు పెడుతున్నాయన్నారు. రేవంత్‌రెడ్డి రివేంజ్ రెడ్డిగా వ్యవహరిస్తున్నారన్నారు. కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వటమంటేనే బ్లాక్‌డే అన్నారు. చరిత్ర తిరగరాస్తే ఎవ్వరికి పుట్టగతులుండవన్నారు. తెలంగాణ కోసం ఏ ఒక్క కాంగ్రెస్ మంత్రి పోరాటం చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ ప్రాణత్యాగానికి సిద్ధమని రాష్ట్రాన్ని సాధించినట్లు తెలిపారు.